# పని విద్య

## మూడవ తరగతి







कार्यशिक्षण इयत्ता तिसरी (तेलुगु माध्यम)

# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

**మనోదర్పణ్ (8448440632)** ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్య పుస్తకము రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పూణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధృవీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమసంఖ్య: అభ్యాస్-2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 ప్రకారము ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేదీ 13.04.2026 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2026-27 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# పని విద్య

## మూడవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె 411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR C ODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్య చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్య పుస్తుకంలోని అంశాలకు సంభంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ స్వరూపంలోని అధ్యయన- ఆధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె 411 004.

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ఈ పుస్తకంపై అన్ని హక్కులను కలిగి ఉంటుంది. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ యొక్క సంచాలకుల వారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలోని ఏ భాగాన్ని ఉటంకించరాదు.


### * పని విద్య విషయం సమితి *

| | |
|---|---|
| శ్రీమతి పల్లవి ఆప్టే | (అధ్యక్షులు) |
| శ్రీమతి లినా తలారీ | (సభ్యులు) |
| శ్రీమతి తేజస్విని మస్కే | (సభ్యులు) |
| శ్రీమతి వందనా ఫడతరే | (సభ్యులు) |
| శ్రీ సునిల్ మోరే | (సభ్యులు) |
| డా. రూపేశ్ తాంబే | (సభ్యులు) |
| శ్రీమతి గీతాంజలి కాశిద్ | (సభ్యులు) |
| శ్రీ అంకిత్ దేశ్‌ముఖ్ | (ఆహ్వానిత సభ్యులు) |
| శ్రీమతి రశ్మి రాజ్‌పుర్‌కర్ | (ఆహ్వానిత సభ్యులు) |
| శ్రీ ప్రకాశ్ పార్‌ఖే | (ఆహ్వానిత సభ్యులు) |
| శ్రీ విద్యాధర్ మాత్రే | (ఆహ్వానిత సభ్యులు) |
| శ్రీమతి దిపాలీ జోగ్‌దండ్ | (అభ్యాస్క్రమ సమన్వకులు) |
| డా. అజయ్ కుమార్ లోళగే | (సభ్య కార్యదర్శి) |

### * నాణ్యతా సమీక్షకులు *

| | |
|---|---|
| డా. ఎమ్. జి. గురవ్ | (నాణ్యతా నిపుణులు) |
| అడ్వకేట్. సందేశ్ సాఖరే | (న్యాయ నిపుణులు) |
| డి. అతుల్ జాధవ్ | (CWSN నిపుణులు) |

### * సంయోజకులు: *

డా. అజయ్ కుమార్ లోళగే
**విశేషాధికారి, కార్యనుభవ్ (వి.క)**
I/C విశేషాధికారి, కళ
పాఠ్యపుస్తక సంస్థ, పుణె -4

### * అనువాదం - సమీక్ష *

శ్రీ కుస్మ సుదర్శన్
శ్రీ కె.వై. కొండన్న

### * అనువాద సంయోజకులు *

**డా. శ్రీమతి తులసి భరత్ భూషణ్**
విశేషాధికారి - తెలుగు (వి.క.)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి**
సహాయ విశేషాధికారి- తెలుగు (వి.క.)
పాఠ్యపుస్తక సంస్థ, పుణె

### * ముఖచిత్రం, చిత్రాలు మరియు అలంకరణ *

శ్రీ లక్ష్మీకాంత్ కాళే
శ్రీమతి ప్రాజక్తా కేర్‌కర్

**అక్షరకూర్పు:** క్వింటెక్స్, ఫోర్ట్, ముంబయి-1
**కాగితం :** 70 GSM క్రీమ్‌వోవ్
**ముద్రణ ఆదేశం:**
**ముద్రణ :**

### * నిర్మితి *

శ్రీమతి మితాలీ శితప్
**I/C ముఖ్య నిర్మితి అధికారి**
శ్రీ ప్రశాంత్ హరణే
**నిర్మితి అధికారి**

### * ప్రకాశకులు *

శ్రీ హేమంత్ బాబర్
**I/C నియంత్రకులు**
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ,
ప్రభాదేవి, ముంబయి - 25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

## పార్ట్ – IV A

### ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

## राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

# ప్రస్తావన

బాల మిత్రులారా,

జాతీయ విద్యావిధానం 2020 అనుసారం మీ వయస్సు మరియు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పాఠ్యపుస్తకాన్ని చదువునపుడు మీకు ఆనందం కలుగుతుంది మరియు నవ నావీన్య ఆచరణాత్మక కార్యకలాపాలను ప్రయత్నించుటకు అవకాశం లభిస్తుంది.

ఈ పాఠ్యపుస్తకం దైనందిన జీవితంలోని పనుల గురించి సమాచారం పొందగలుగుతారు. కుటుంబంలోని వ్యక్తులు, ఇరుగుపొరుగు వారి వేర్వేరు వృత్తులవారు మరియు కార్మికులు ఏమేమి పనులు చేయుదురో మీరు తెలుసుకొంటారు. మంచి ప్రవర్తన, ఒకరినొకరు చక్కగా ఎలా మాట్లాడుకోవాలో మరియు సమాజంలో ఎలా మెలగాలో కూడా నేర్చుకొంటారు.

ఈ పుస్తకంలో అనేక కృత్యాలు ఇవ్వబడినవి. ఉదాహరణకు కాగితంతో వస్తువులు తయారు చేయుట, ఆకులు, పూలతో రంగవళ్ళులు వేయడం, మాలలు-తోరణాలు తయారు చేయడం, విత్తనాలతో కళాకృతులు, మట్టితో ఆటబొమ్మలు తయారు చేయడం, పెరటితోట పనులు మరియు క్షేత్రదర్శనం చేయుట మొదలగునవి. ఈ కృత్యాలవల్ల మీ ఊహాశక్తి, హస్తకళా నైపుణ్యం మరియు ఆలోచించే సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది.

కృత్యాలు, చిత్రాలు, సంభాషణలు, కథలు మరియు ఆటలు మొదలగు వాటి వల్ల అభ్యసనం అత్యంత సులభంగా, ఆనందదాయకంగా జరుగుతుంది. మీరు స్వయంగా ప్రతి కృత్యాన్ని ప్రయత్నించి నేర్చుకొనుటకు అవకాశం ఈ పాఠ్యపుస్తకంలో లభిస్తుంది. ఉపాధ్యాయులు మీరు చేసే కృత్యాలపై దృష్టి సారిస్తారు మరియు మీరు ఏమి నేర్చుకున్నారో కూడా పరిశీలించి నమోదు చేస్తారు. మీరు ప్రతి ఒక్కరు మీ పద్ధతులలో నేర్చుకోవాలని, ప్రయత్నించాలని మరియు ప్రతి కృత్యంలో పాల్గొనాలని ఆశిస్తున్నాము.

పుస్తకంలో మీకు నచ్చిన విషయాలను మరియు ఇంకా ఏమేమి చేర్చాలనుకుంటున్నారో అభిప్రాయ రూపంలో మాకు తెలియజేయడం మర్చిపోకండి. కాబట్టి నేర్చుకుందాం. చేద్దాం మరియు ఆనందిద్దాం!

మీ ఉజ్వల భవిష్యత్తుకు హృదయపూర్వక శుభాకాంక్షలు!

పదండి మరి, నేర్చుకుందాం, చేద్దాం మరియు ఆనంద్దిద్దాం!



**(అనురాధ ఓక్)**

**సంచాలకులు**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 4

పుణె.
తేదీ: 19 ఏప్రిల్ 2026
భారతీయ సౌరమానం: వైశాఖ శు. 11, శకం 1948,
అక్షయతృతీయ

# ఉపాధ్యాయుల కొరకు

జాతీయ విద్యావిధానం 2020 అనుసారం నిర్ధారించబడిన 5+3+3+4 విద్యా చట్రానికి అనుగుణంగా సహ్మాక స్థాయిని దృష్టిలో ఉంచుకొని మూడవ తరగతి విద్యార్థుల కోసం పని విద్య అనే విషయ పాఠ్యపుస్తకం ప్రారంభంలోనే రూపొందించబడినది. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహిస్తూ వారి అనుభవ ప్రపంచానికి సంబంధించి కృత్యప్రాధాన్య మరియు ఆనందదాయక విద్యను అందించడమే ఈ పాఠ్యపుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ పాఠ్యపుస్తకం రూపకల్పనలో కృత్యాలు, అనుభవ ఆధారిత పద్ధతిని చేర్చడం జరిగినది. పాఠ్యప్రణాళికలోని లక్ష్యాలు, సామర్థ్యాలు మరియు అధ్యయన నిష్పత్తులను పరిగణలోకి తీసుకొని ఉపక్రమాలు మరియు కృత్యాల ఆశయాలు ఎంపిక చేయబడినవి. విద్యార్థులకు దైనందిన జీవితంలోని పనుల పరిచయం, కుటుంబంలోని మరియు పరిసరాలలోని వ్యక్తుల పాత్ర, సామాజిక జీవనంలో సానుకూల ప్రవర్తన, అలాగే వివిధ వృత్తులు మరియు శ్రామికుల పని గురించి అనుభవం ద్వారా పొందగలిగేలా వివిధ ఉపక్రమాలను ఇందులో చేర్చడం జరిగింది.

విద్యార్థులలో భావప్రసార నైపుణ్యాలు, హస్తకళా నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను పెంపొందించడానికి కాగితపు పనులు, ఆకులు పూలతో రంగవల్ళులు, తోరణాలు-మాలలు, విత్తనాలతో కళాకృతులు, మట్టితో ఆటబొమ్మలు తయారు చేయుట, పెరటి తోట పనులు, క్షేత్ర దర్శనం, పద పజిల్స్ వంటి వివిధ కృత్యాధారిత ఉపక్రమాలు చేర్చబడినవి. ఈ కృత్యాధారిత ఉపక్రమాలన్ని అనుభవపూర్వక ఉదాహరణలతో స్పష్టం చేయబడినవి. విద్యార్థుల జీవితంతో వాటిని అనుసంధానించబడినవి. ఆకర్షణీయమైన చిత్రాలు, ఆచరణాత్మక కార్యకలాపాలు. రంగులు కూర్పు మరియు ప్రయోగాత్మక కృత్యాల వల్ల ఈ పాఠ్యపుస్తకం అధిక ప్రభావవంతంగా మరియు స్నేహపూర్వకంగా తయారు చేయబడినది.

ప్రతి అంశంలో కృత్యనైపుణ్యాలకు మరియు ఆలోచనా సామర్థ్యాలకు ప్రాధాన్య కల్పిస్తూ సామర్థ్యాలను, అధ్యయన నిష్పత్తులను జోడించడం జరిగినది. సంభాషణ, కథలు, పాటలను ఉపయోగించి అధ్యయన-అధ్యాపన ప్రక్రియ ఆనందదాయకంగా సాగుటకు ప్రయత్నించడం జరిగినది. ఈ పాఠ్యపుస్తకంలో ప్రత్యక్ష కృత్యాలపై ఆధారితమైన అధ్యాపన కలిగి ఉండటమే ఈ పాఠ్యపుస్తకం యొక్క విశిష్టత. ఇందులోని కృత్యాలు తరగతిలో లేదా తరగతి బయట కూడా చేయుటకు ప్రత్యేక అంశాల దిగువన గులాబి రంగు గడులలో ఉపాధ్యాయుల కొరకు సూచనలు ఇవ్వబడినవి.

పాఠ్యప్రణాళిక లక్ష్యము (పా.ల.), సామర్థ్యము (సా), అధ్యయన నిష్పత్తి (అ.ని.) అధ్యయన అనుభవం మరియు మూల్యాంకన పద్ధతి మొదలగు వాటిని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వారు నిర్ధారించి సమయానుసారం ఉపక్రమాలను అమర్చడం జరిగినది. అధ్యయన నిష్పత్తుల పరిణామాన్ని పరిశీలించుటకు వివిధ ప్రమాణాలను ఉపయోగించి నిరంతర సమగ్ర మూల్యాకనం చేయాలి. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను మూల్యాంకనం చేయునపుడు సున్నితంగా వ్యవహరించడం, వారికి అభవ్యక్తీకరణలో మరియు కృత్యాలలో పాల్గొనుటకు అవకాశం కల్పించడం ఆవశ్యం.

విద్యార్థుల సామర్థ్యం అభివృద్ధి చేయుటకు ఎందరినో ఉపాధ్యాయులు నావీన్యమైన ఉపక్రమాలు జరుపుచున్నారు. అటువంటి ఉపక్రమాల సమాచారం మరియు ఛాయాచిత్రాలు పాఠ్యపుస్తక సంస్థకు పంపించండి. ఈ పాఠ్యపుస్తకాన్ని ప్రత్యక్షంగా ఉపయోగించిన తర్వాత సంబంధికులు మీ సూచనలు మరియు అభిప్రాయాలను సంస్థకు తెలియపరచాలని ఆశిస్తున్నాము. మీ ఊహలను మరియు ఉపక్రమాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము.

21వ శతాబ్దంలో విద్యార్థులు సమర్థులుగా సృజనశీలురుగా మరియు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే దిశగా ఒక సానుకూలమైన ముందడుగు వేయబడినది. ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరి సహకారం అందిస్తారని ఆశిస్తున్నాము.

**పని విద్య (విషయ సమితి)**

పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

# పాఠ్యప్రణాళిక, అధ్యయనం, సామర్థ్యాలు, అంశాలు

| | |
|---|---|
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం :** CG-1 : దైనందిన పనుల గురించి సమాచారాన్ని తెలుసుకొనుట. | |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-1.1 : కుటుంబంలోని వ్యక్తుల దైనందిన పనుల గురించి సమాచారాన్ని చెప్పుట. | **అంశం :** దైనందిన పనులు |
| **ఉప అంశం** | **అధ్యయన నిష్పత్తి** (LOs) |
| 1) కుటుంబంలోని దైనందిన పనులు | 1) ఇంట్లోని వ్యక్తుల దైనందిన పనులను పరిశీలించును. |
| 2) ఇంట్లోని సాధనాలు | 2) ఇంట్లోని పనులను చేయునపుడు ఉపయోగించే సాధనాల గురించి తెలుసుకొనును. |
| 3) సాధనాల ఉపయోగం | 3) ఇంట్లోని వివిధ సాధనాల ఉపయోగం సొంత పదాలలో చెప్పును. |
| 4) ఇంటి పనులలో సహాయం | 4) సొంత ఎంపిక మరియు సామర్థ్యానుసారం ఇంటి పనులలో సహాయం చేయును. |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-1.2 : పరిసరాలలోని వ్యక్తుల దైనందిన పనుల గురించి తెలుసుకొనుట మరియు వాటిని గురించి చెప్పుట. | |
| **అంశం :** పరిసరాలలోని వ్యక్తుల పనులు. | |
| 1) పరిసరాలలోని వ్యక్తులు, వారి పనులు | 5) పరిసరాలలోని వ్యక్తుల పనులను పరిశీలించుట. |
| 2) పనుల ఉపయోగం | 6) పరిసరాలలోని వ్యక్తుల పనులు ఉపయోగం చెప్పును. |
| | 7) పరిసరాలలోని వ్యక్తుల పనుల అనుభవం చెప్పును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం :** CG-2 : సామాజిక జీవనంలో నివసించునపుడు సానుకూలంగా ప్రవర్తించుట. | |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-2.1 : ఇంట్లో మరియు సమాజంలో సానుకూలంగా ప్రవర్తించడం. | **అంశం :** మన ప్రవర్తన |
| 1) సానుకూల ప్రవర్తన | 8) కుటుంబంలోని వ్యక్తుల సానుకూల ప్రవర్తనను పరిశీలించును. |
| 2) అనుకరణ | 9) కుటుంబంలోని వ్యక్తుల సానుకూల ప్రవర్తనను అనుకరించును. |
| 3) కుటుంబం మరియు రక్షణ | 10) కుటుంబ రక్షణను తెలుసుకొని ఆ విధంగా ప్రవర్తించును. |
| **అంశం –** సమాజం | |
| 1) సామాజిక ప్రవర్తన నియామావళి | 11) సామాజిక ప్రవర్తన నియమావళిని తెలుసుకొని ప్రవర్తించును. |
| 2) అత్యవసర పరిస్థితులలో ప్రవర్తన | 12) అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకొనును. |
| 3) ఆత్మరక్షణ | 13) అత్మరక్షణ గురించిన సమాచారాన్ని సేకరించును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం :** CG-3 : వివిధ వృత్తులు/కళాకారుల పనిపట్ల కుతూహలం మరియు ఆసక్తిని కనబరుచుట. | |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-3.1 : పరిసరాలలోని వృత్తులు మరియు వృత్తిపరమైన వారి పని గురించి సమాచారాన్ని తెలుసుకొనుట. | |
| **అంశం :** పరిసరాలోని వృత్తులు | |
| 1) వృత్తుల పరిచయం | 14) పరిసరాలలోని వృత్తులను పరిచయం చేసుకొనును. |
| 2) పరిసరాలలోని సాంప్రదాయక వృత్తులు | 15) మన పరిసరాలలోని సాంప్రదాయక వృత్తుల సమాచారాన్ని తెలుసుకొనును. |
| 3) పరిసరాలలోని ఆధునిక వృత్తులు | 16) పరిసరాలలోని సాంప్రదాయక మరియు ఆధునిక వృత్తులలో భేదాన్ని తెలుసుకొని సమాచారాన్ని సేకరించును. |
| 4) వృత్తులలోని బిన్నత్వం | 17) సాంప్రదాయక మరియు ఆధునిక వృత్తులలో బిన్నత్వాన్ని చెప్పును. |
| 5) శ్రమప్రతిష్ఠ | 18) పరిసరాలలోని వృత్తిపరమైన/కళాకారుల పనిని గౌరవించును. |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-3.2 : పరిసరాలలోని సజీవాధారిత ఉత్పత్తుల పనిని గురించి తెలుసుకొనుట. | **అంశం :** ప్రకృతి ఒక వనరు |
| **ఉప అంశం** | **అధ్యయన నిష్పతులు (LOs)** |
| 1) పెరటి తోట | 19) పెరటి తోట పనిని గురించి సమాచారాన్ని సేకరించును. |
| 2) పశుపక్ష్యాదుల సంబంధ వృత్తులు | 20) పశుపక్ష్యాదుల సంబంధ వృత్తుల గురించి తెలుసుకొనును. |
| **పాఠ్యప్రణాళిక లక్ష్యం :** C-4 : వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేయుట. | |
| **పాఠ్యప్రణాళిక సామర్థ్యం :** C-41 హస్త, సంభాషణ మరియు సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేయుట. | **అంశం :** కౌశల్యా అభివృద్ధి |
| 1) హస్త నైపుణ్యం | 21) దైనందిన పనుల కొరకు అవసరమగు నైపుణ్యాలు తెలుసుకొనుట. |
| | 22) హస్త నైపుణ్యాన్ని ఉపయోగించి వివిధ వస్తువులు తయారు చేయును. |
| 2) సంభాషణ నైపుణ్యం | 23) సంభాషణ నైపుణ్యాన్ని ఉపయోగించి సంభాషించును. |
| 3) సాంకేతిక నైపుణ్యం | 24) దైనందిన వాడకంలో వస్తువులలోని సాంకేతికతను తెలుసుకొని సరియైన విధంగా ఉపయోగించును. |

# విషయ సూచిక


| క్ర.సంఖ్య | పాఠం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | దైనందిన పనులు | 1 |
| 2. | పరికరాల ఉపయోగం | 3 |
| 3. | ఇంటి పనులలో సహాయం | 7 |
| 4. | పాక కళ | 10 |
| 5. | నా పరిసరాలు | 11 |
| 6. | పెరటి తోట | 14 |
| 7. | పరిసరాలలోని వ్యక్తులు వారి పనులు | 20 |
| 8. | పనుల ఉపయోగం | 25 |
| 9. | హస్తకళా నైపుణ్యం | 29 |
| 10. | మన ప్రవర్తన : సానుకూల ప్రవర్తన | 32 |
| 11. | కుటుంబం మరియు రక్షణ | 35 |
| 12. | సామాజిక ప్రవర్తన నియమావళి | 39 |
| 13. | అత్యవసర పరిస్థితిలో ప్రవర్తన | 43 |
| 14. | ఆత్మరక్షణ, మంచి స్పర్శ/చెడు స్పర్శ | 45 |
| 15. | పరిసరాలలోని వృత్తుల పరిచయం | 48 |
| 16. | శ్రమప్రతిష్ఠ | 56 |
| 17. | హస్తకళా నైపుణ్యం | 57 |
| 18. | పశుపక్ష్యాదుల సంబంధ వృత్తి | 59 |
| 19. | మత్స్య వృత్తి | 64 |
| 20. | అవసరమగు నైపుణ్యాలు | 66 |
| 21. | సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు | 74 |
| 22. | కంప్యూటర్ భాగాల పరిచయం | 76 |


**సూచన:** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం, బోధన అభ్యసన ప్రక్రియలో సంకేత భాష (sign language) మరియు ఇతర అనుబంధ బోధనా పద్ధతులను ఉపయోగించాలి. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సాధ్యమైన, ఏ విధంగానైనా తమను తాము వ్యక్తపరచుకోవడానికి అవకాశం కల్పించాలి.

# 1. దైనందిన పనులు

దైనందిన పనులు అనగా మనం ప్రతిరోజూ చేయవలసిన పనులు సమయానికి సరిగా చేయడం వల్ల మన జీవితం క్రమశిక్షణతో, సంతోషంగా ఉంటుంది. ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఉండటానికి మనకు మంచి అలవాట్లు అవసరం. కాబట్టి మన జీవితంలో దైనందిన పనులు చాలా ముఖ్యమైనవి.

## నా కృత్యం

**1. ఇచ్చిన చిత్రాలను పరిశీలించండి. ఎవరు ఏమి చేస్తున్నారో చర్చించండి.**













## 2. ఎవరు ఏమి చేస్తారు ?

**చిత్రాలను పరిశీలించి ఎవరు ఏ పనులు చేస్తున్నారో మీ మాటలలో రాయండి.**

1) అమ్మమ్మ – ..........................................................

2) అక్క – ..........................................................

3) నాన్న – ..........................................................

4) తాతయ్య – ..........................................................

5) అమ్మ – ..........................................................

6) అన్న – ..........................................................

**3. మీ ఇంట్లోని వారు చేసే పనులు గురించిన సమాచారాన్ని కింది ఖాళీలలో రాయుము.**




అ.ల. 1

సా. 1.1

అ.ని. 1

• ఇంట్లోని దైనందిన పనుల గురించి చర్చించండి.

# 2. పరికరాల ఉపయోగం

మనం ప్రతిరోజు ఎన్నో పనులు చేస్తుంటాము. ఈ పనులు చేయడానికి మనకు వివిధ వస్తువులు అవసరం. అటువంటి వస్తువులనే పరికరాలు అంటారు. కాబట్టి కొన్ని పరికరాల గురించి తెలుసుకుందాం పదండి.


రొట్టెల పీట– కర్ర


చీపురు


పెనం


తాంబాలం


పుల్లల చీపురు


బకెట్టు


మరుగుదొడ్లను శుభ్రపరిచే బ్రష్


తుషార పాత్ర


కొడవలి


గమేల


గిన్నె


దువ్వెన

## నా కృత్యం

**1. చిత్రాలను పరిశీలించుము. చిత్రాలలోని వస్తువుల పేర్లు చెప్పి వాటి ఉపయోగములను రాయుము.**

| వస్తువులు (చిత్రాలు | వస్తువుల పేరు | ఉపయోగం |
|---|---|---|
|  | | |
|  | | |
|  | | |
|  | | |

| | | |
|---|---|---|
|  | | |
|  | | |
|  | | |

2. ఇంట్లో దైనందిన పనులకు అవసరపడే పరికరాల చిత్రాలను సేకరించి అంటించి దాని కింద పేరు మరియు ఉపయోగం రాయుము.

| | | |
|---|---|---|
| పేరు ................ | పేరు ................ | పేరు ................ |
| ఉపయోగం ................ | ఉపయోగం ................ | ఉపయోగం ................ |
| పేరు ................ | పేరు ................ | పేరు ................ |
| ఉపయోగం ................ | ఉపయోగం ................ | ఉపయోగం ................ |
| పేరు ................ | పేరు ................ | పేరు ................ |
| ఉపయోగం ................ | ఉపయోగం ................ | ఉపయోగం ................ |

## 3. నా జతను కలపండి

పోళె/చపాతి



గ్యాస్ పొయ్యి



పూరి



పూలమొక్క



మట్టి



గడ్డి



మూకుడు



తుషార పాత్ర



పెంచు/
పెనం



లాయిటర్



గడ్డిని కత్తిరించే
కత్తెర



గమేల



## 4. నేను ఎవరో ఊహించండి?

1) పోళె/చపాతీ పిండిని కలపడానికి ఉపయోగిస్తారు. ........................

2) పూలమొక్కలకు నీరు పోయుటకు ఉపయోగిస్తారు. ........................

3) మొక్కలు నాటుటకు గుంతలు చేయడానికి దీని ఉపయోగిస్తారు. ........................

4) ధాన్యాలు దంచడానికి ఉపయోగిస్తారు. ........................

5) వేడి పాత్రలు ఎత్తడానికి ఉపయోగిస్తారు. ........................

6) రుబ్బటానికి ఉపయోగిస్తారు. ........................

7) విద్యుత్ లేనప్పుడు మసాల దినుసులను దంచడానికి ఉపయోగిస్తారు. ........................

8) మురికి చేతులను శుభ్రం చేయుటకు ఉపయోగిస్తారు. ........................

9) ధాన్యాలను చెరగటానికి ఉపయోగిస్తారు. ........................

10) గ్యాస్ పొయ్యిని లేదా పొయ్యిని వెలిగించడానికి ఉపయోగిస్తారు. ........................



- చర్చల ద్వారా విద్యార్థుల ఇంట్లో వంట, పరిశుభ్రత, తోటపని, మొదలగు పనులకు ఏ పరికరాలను ఉపయోగిస్తారో అడగండి. జాబితా తయారు చేయండి.

అ.ల. 1

సా. 1.2

అ.ని. 2,3

# 3. ఇంటి పనులలో సహాయం

ఇంట్లోని వ్యక్తులందరు పనులలో ఒకరినొకరు సహాయం చేసుకోవాలి. దానివల్ల పనులు త్వరగా పూర్తి అవుతాయి. బాధ్యత భావం ఏర్పడుతుంది? స్వచ్ఛత, పరిశుభ్రత, అలవడుతాయి. కుటుంబంలో ప్రేమ, సహకారం పెరుగుతాయి.

## నా కృత్యం



### 1. పాట పాడుదాం

పదండి మనమంతా ఆలోచిద్దాం
ఇంటి పనులలో సాయం చేద్దాం ॥

అమ్మ-అమ్మమ్మ వంటలో మనం సాయం చేద్దాం
వంట చేసుకొని అందరము తినడానికి కూర్చుందాం ॥

అన్నయ్య, మనము కలిసి కూరగాయలు కొందాము
తరిగిన చెత్తను ఎత్తేసి అన్నకు సాయం చేద్దాము ॥

తాతయ్య తోటలో పని చేస్తారు, అతనికి సాయం చేద్దాము
మొక్కలు చక్కగ పెరుగుటకు నీళ్ళను మనము పోద్దాము ॥

నాన్న-చిన్నాన్న కూరగాయలు తెస్తారు, బట్ట సంచిని ఇద్దాము
సంచిని ఎత్తి ఇద్దరికి సాయం మనము చేద్దాము ॥

అక్క-పిన్ని రంగోలి గీస్తారు, వారికి సాయం చేద్దాము
రంగులు నింపి రంగోలి అందంగ తయారు చేద్దాము ॥

ఇంటి పనులలో సాయం చేద్దాము
సాయం చేసి అందరికి ఆనందాన్ని ఇద్దాము ॥

- తాళబద్దంగా లయతో పాటను పాడించండి. ఇంటి పనులలో సాయం చేయుటవలన కలిగే లాభాలను అర్థం చేయించండి.

2. కింది చిత్రాలలో కుటుంబ సభ్యులు వేర్వేరు పనులు చేస్తున్నారు. అందులో నీవు సాయం చేస్తున్న పని చిత్రానికి ఎదురుగా ✓ గుర్తు పెట్టుము.

















### 3. కింది ప్రశ్నలకు జవాబులు రాయుము

1. నీవు ఇంటి పనులలో సాయం చేస్తావా ?

..................................................................................................

2. నీవు సాయం చేస్తున్న కనీసం ఐదు పనుల జాబితా తయారు చేయుము.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................



- ఇంటి పనులు చేయుటను విద్యార్థులతో నాట్యీకరణ చేయించండి.

అ.ల. 1
సా. 1.1
అ.ని. 4

# 4. పాక కళ

ఇంట్లో లభించే పదార్థాలను ఉపయోగించి కూడ రుచికరమైన ఆహారాన్ని తయారు చేయవచ్చును. అందులో పోషక విలువలు కూడా లభిస్తాయి. ఈ విధంగా మనం ఇంధనం లేకుండా వంట చేయబోతున్నాము.

## నా కృత్యం

కింది చిత్రాలను పరిశీలించి అందుబాటులోనున్న సామగ్రి మరియు పరికరాలను ఉపయోగించి తడిపొడి అటుకులు తయారు చేయుము.

### సామగ్రి మరియు పరికరాలు

అటుకులు, ఉల్లిగడ్డలు, పచ్చి మిరపకాయలు, వేరుశనగలు, చక్కెర, ఉప్పు, నిమ్మకాయలు, టమాటాలు, పచ్చి కొబ్బరి తురుము, చెమచా, గిన్నెలు, పాత్రలు.



1. పాత్రలో అటుకులు తీసుకోండి.




2. తరిగిన ఉల్లి, టమాటా, మిరప తీసుకోండి.



3. అటుకులలో తరిగిన ఉల్లి, టమాటా, మిరప, వేరుశనగలు, తురుమిన కొబ్బరి, చక్కెర, ఉప్పు వేసి కలిపి నిమ్మరసం పోసి బాగా కలపండి.



4. అటుకుల పాత్రపై ఒక పళ్ళెం మూతపెట్టండి



5. మూతపెట్టిన పళ్ళెంపై ఒక బరువైన వస్తువు పెట్టి 15 నిమిషాలు అలాగే ఉంచండి.



6. తడిపొడి అటుకులు తయారైనవి

- తడిపొడి అటుకులు తయారు చేయటకు కావలసిన సామగ్రిని తెమ్మని చెప్పి తరగతిలో మీ సమక్షంలో తడిపొడి అటుకులు తయారు చేయించండి.

అ.ల. 4
సా. 4.1
అ.ని. 22

# 5. నా పరిసరాలు

మన ఇల్లు, దాని చుట్టు ప్రక్కల ప్రదేశాన్ని పరిసరాలు అంటారు. ఇందులో పాఠశాల, రహదారులు, ఇళ్ళు, చెట్లు, తోటలు, జంతువులు, పక్షులు, పొలాలు, మట్టి, రాళ్ళురప్పలు, నదులు, కాలువలు, దవాఖానలు, బస్‌స్టాండు, రైల్వే స్టేషన్, ఇలా సజీవ, నిర్జీవులన్నీ ఉంటాయి.

## 1. పట్టణ పరిసరాలు



2. గ్రామ పరిసరాలు



## నా కృత్యం 

### 1. గ్రామ పంచాయతి

1. ఇచ్చిన రెండు చిత్రాలలోని భేదం చెప్పండి.
2. చిత్రంలోని ఇంటికి దగ్గర ఏమి కనిపిస్తుంది?
3. బడి నుంచి ఇంటికి వస్తుండగా నీకు ఏమేమి కనిపిస్తాయి?
4. నీ పరిసరాలలోని కనీసం ఐదు విషయాల పేర్లు చెప్పుము.



### 2. నీ పరిసరాల చిత్రాన్ని గీయుము

అ.ల. 1
సా. 1.2
అ.ని. 5

• పట్టణ పరిసరాలు మరియు గ్రామీణ పరిసరాలలోని వ్యత్యాసాన్ని చెప్పండి.

# 6. పెరటి తోట

ఇల్లు, పాఠశాల లేదా ఇతర ప్రాంతాలలో అందుబాటులోనున్న స్థలంలో మొక్కలు నాటి తయారు చేసిన చిన్న తోటను పెరటితోట అంటారు. పెరటితోటలో కూరగాయలు మరియు పండ్ల చెట్లను చిన్న స్థాయిలో నాటుతారు. పెరటితోటలో కూరగాయలు, ఆకుకూరలు, ఔషధమొక్కలు, పండ్ల చెట్లను నాటుతారు. ఉదాహరణకు– చిక్కుడు, బెండకాయ, హెర్బల్‌తేయాకు, టమాటా, దోసకాయ, నిమ్మకాయ, ఓమా (వాము), ఉసిరి, బీరకాయ, కాకర, జామ, సీతాఫలం, తులసి, పూలమొక్కలు మొదలగునవి.

వీటిని సాగు చేయడం ద్వారా మనకు తాజా పండ్లు, పూలు, ఆకులు, కూరగాయలు, ఔషధ మొక్కలు లభిస్తాయి.

పెరట్లో నాటుకోవడానికి పండ్లచెట్లు, ఆకుకూరలు, పూలమొక్కలను ప్రభుత్వ మొక్కల నర్సరీ, వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో మరియు ప్రైవేటు నర్సరీలలో అందుబాటులో ఉంటాయి.

పెరటి తోట ద్వారా తాజాపండ్లు, కూరగాయలు లభిస్తాయి. తద్వారా సరియైన పోషకాహారం లభిస్తుంది. ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. బజారు నుండి కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే ఖర్చును తగ్గిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉంటే వాటిని అమ్మి ఆదాయం కూడా లభించవచ్చును.



## నా కృత్యం



**1. నీవు సందర్శించిన పెరటితోటలోని చెట్ల పేర్లు రాయుము.**

.................................................................................................................................................

**2. పాఠశాల లేక ఇంట్లోని పెరటితోటలో నాటుటకు ఏయే చెట్లు మరియు మొక్కలు ఎన్నుకొంటావు?**

.................................................................................................................................................

**3. పద ప్రహేళికలో దాగియున్న ఔషధ మొక్కల పేర్లు రాయుము**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | ఉ | తి | ప్ప | తీ | గ | అ |
| శ్వ | సి | న | ల్లే | రు | రి | ల్లం |
| గం | రి | తు | ల | సి | క | నే |
| ధ | క | వే | ప | క | తే | ల |
| పూ | ల | ప | సు | పు | యా | ఉ |
| దీ | బం | బ్ర | హ్మి | ఇ | కు | సి |
| నా | ద | పు | దీ | నా | మ | రి |

__________ __________ __________ __________ __________

__________ __________ __________ __________ __________

- పరిసరాలలోని పెరటితోట లేదా కూరగాయల తోటను సందర్శించి అక్కడ ఉన్న కూరగాయలు మరియు పండ్ల చెట్ల గురించి సమాచారం అందించండి.
- పెరటితోటలో ఏ కూరగాయలు, ఆకుకూరలు, పూలచెట్లు కనిపించాయి, వాటి జాబితాను తయారు చేయమని చెప్పండి.
- క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని చేపట్టడం అనివార్యం.







## నా కృత్యం



**1. పెరటితోటలోని కూరగాయల పేర్లు రాయుము.**

---

**2. నీకు నచ్చిన కూరగాయల జాబితా తయారు చేయుము.**

---

**3. సమూహంలోని అతిథిని గుర్తించి దాని చుట్టూ వలయం గీయండి.**

1) టమాటాలు, వంకాయలు, మెంతులు, కాప్సికమ్ మిరపకాయలు.
2) కాకరకాయలు, దోసకాయలు, నేతిబీరకాయలు, పుంటికూర.
3) పాలకూర, అల్లం, కొత్తిమీర, సోంపుకూర.
4) క్యారెట్లు, బీట్, ముల్లంగి, బెండకాయలు.

- పాఠశాల తోటలోని చెట్లకు నీరు పెట్టడానికి ఒక ప్రణాళికను తయారు చేయుము.
- పోషకాహారం కోసం కావలసిన ఆకుకూరలు, కూరగాయలు పాఠశాల పెరటితోటలో నాటమని చెప్పండి.
- కూరగాయల మార్కెటు లేదా సంతకు తల్లిదండ్రులతో సందర్శించమని చెప్పండి.

## ◈ కుండీలలో మొక్కలు నాటుట

అప్పుడప్పుడు మొక్కలు నాటుటకు ఇల్లు లేదా పాఠశాలలో స్థలం అందుబాటులో ఉండదు. అటువంటి సమయంలో మొక్కలను కుండీలలో నాటుతారు.

### వివిధ రకాల కుండీలు





### నా కృత్యం

**1. చిత్రంలోని కుండీని సుశోభితం చేయుము.**



- ఏయే మొక్కలను కుండీలలో నాటి పెంచుతారో వాటి సమాచారాన్ని ఇవ్వండి.
- ప్రాత్యక్షికంగా కుండీలో మొక్కను నాటి చూపండి.

◈ నా చిన్ని తోట

**పెరటితోటలోని పనులు:** పెరటితోటలో చెట్లకు నీళ్ళు పట్టడం, సాళ్ళు చేయడం, ఎరువు కలపడం, కలుపు తీయడం, కంచె వేయడం, విత్తనాలు నాటడం, కొత్త మొక్కలు నాటుట, మొక్కల పెరుగుదలను పర్యవేక్షించడం వంటి పనులు చేయాల్సి ఉంటుంది. ఈ పనులు చేయునపుడు తోట సామాగ్రిని జాగ్రత్తగా వాడటం మరియు పని పూర్తయిన తర్వాత వాటిని శుభ్రపరచడం అవసరం.



**నా కృత్యం**

1. నీవు నాటిన మొక్కకు దాని పేరు ఒక కాగితంపై రాసి తగిలించండి.
2. పెరటితోటలో పనిచేయునపుడు అవసరపడు సామాగ్రి/పనిముట్ల జాబితాను తయారు చేయుము.

అ.ల. 3
సా. 3.2
అ.ని. 19

• పెరటితోటలో పని చేయునపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మార్గదర్శనం చేయండి.

## పాలకూర – మెంతి ఆకుల సలాడ్

పెరటితోటలో వివిధ రకాల ఆకుకూరలను పండిస్తారు. ఈ ఆకుకూరలను ఉపయోగించి పౌష్టికమైన సలాడ్‌ను తయారు చేయవచ్చును.

### నా కృత్యం

ఈ కింది పదార్థాలు మరియు పరికరాలను ఉపయోగించి పాలకూర – మెంతి ఆకుల సలాడ్ తయారు చేయుము.

**పదార్థాలు మరియు పరికరాలు**

మెంతి ఆకులు, పాలకూర, ఉల్లిపాయలు, టమాటా, ఉప్పు, నిమ్మకాయ, కారం, చాట్ మసాల, బాణలి, పెద్దచెంచా, కత్తి మొదలగునవి.

**కృత్యం:** మెంతికూర ఆకులు, పాలకూర ఆకులను ఎంచుకొని కడిగి, వడబోయు గిన్నె వేసి నీరు వడకట్టండి. టమాటాలు కూడా శుభ్రం చేయండి. మెంతికూర, పాలకూర, ఉల్లిపాయ, టమాటాలను సన్నగా తరిగి బాణలిలోకి వాటన్నింటిని వేసి కలపండి. అందులో రుచికి సరిపడ ఉప్పు, కారం మరియు కొద్దిగా చాట్ మసాల వేసి చెంచాతో బాగా కలపండి. ఇలా తయారు చేసిన పౌష్టికరమైన మరియు రుచికరమైన మెంతి ఆకుల – పాలకూర ఆకుల సలాడ్‌ను అందరూ కలిసి తినండి.



- సంబంధిత కృత్యాన్ని రాయుటకు విద్యార్థులను అందుబాటులోనున్న సామాగ్రిని తీసుకురమ్మని చెప్పండి.
- విద్యార్థుల భాగస్వామ్యంతో కృత్యం చేయించండి.

# 7. పరిసరాలలోని వ్యక్తులు మరియు వారి పనులు

పరిసరాలలోని అనేక వ్యక్తులు వివిధ పనులు చేస్తారు కాబట్టి జీవనం సజావుగా సాగుతుంది. కొన్ని పనులను పరిచయం చేసుకుందాం.



పాల విక్రేత



కుట్టుపని చేయువాడు (దర్జీ)



హారాలు – పూలు అమ్మువాడు



డాక్టర్ రోగిని పరీక్షించునపుడు



శుభ్రం చేయువాడు



పండ్ల విక్రేత



వార్తాపత్రికల విక్రేత



శిశు సంరక్షణాలయం




మొబైల్ కేంద్రం

- చిత్రంలోని వృత్తుల పనుల గురించి సమాచారాన్ని ఇవ్వండి.

## నా కృత్యం

1. నీ పరిసరాలలో కనిపించే వారి లేక ఇతర భిన్నమైన వృత్తులు చేసే వ్యక్తుల గురించి వివరాలు చెప్పండి.
2. నీ పరిసరాలలో కనిపించే ఇతర వ్యక్తుల పనులకు సంబంధించిన చిత్రాలను సేకరించి అతికించండి.

- వివిధ వృత్తులు/పనులు చేసే వారి చిత్రాలు లేదా ఫ్లాష్ కార్డులు చూపి వారి గురించి వివరాలు చెప్పండి.

### 3. నా పని పరిచయం



పని : ....................................

.............................................



పని : ....................................

.............................................



పని : ....................................

.............................................



పని : ....................................

.............................................



పని : ......................................

.............................................



పని : ......................................

.............................................



పని : ......................................

.............................................



పని : ......................................

.............................................

**4. ఖాళీలలో సరియైన అక్షరం రాసి వృత్తి చేసేవారి పేర్లు రాయుము.**

1. వై ____ డు
2. ఇం ____ నీ ____
3. పా ____ వా ____
4. టై ____ రు
5. ప్లం ____ రు
6. నా ____ కు ____

**5. నీ పరిసరాలలో కనిపించే ఇలాంటి కొన్ని పనులు చేసే వ్యక్తుల పనుల జాబితా తయారు చేయుము.**

• పరిసరాలలో వివిధ పనులు చేసే వ్యక్తులను పాఠశాలకు రప్పించండి. వారితో ముఖాముఖి తీసుకొనే అవకాశం విద్యార్థులకు కల్గించండి.

# 8. పనుల ఉపయోగం

మన పరిసరాలలోని వ్యక్తులు వివిధ పనులు చేయుట వలన ఒకరికొకరికి ఆ పనుల వల్ల సహాయం కల్గుతుంది. అందువల్ల ప్రతి పనీ ముఖ్యమైనదే.

## నా కృత్యం

**1. కింది చిత్రంలోని వ్యక్తులు వేర్వేరు పనులు చేస్తున్నారు. ఆ పనుల పేర్లు మరియు వాటి వలన మనకు కలిగే ప్రయోజనాలను రాయుము.**

















చిత్రాలలోని పనుల ప్రయోజనం/లాభం.

1. ..................................   2. ..................................

3. ..................................   4. ..................................

5. ..................................   6. ..................................

7. ..................................   8. ..................................

**2. ఇదియేగాక ఇతర ఏ పనులకు మనకు సహాయం అవసరం ఉంటుందో వాటి జాబితా తయారు చేయుము.**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

**3. ఒకే పదంలో జవాబు రాయుము.**

1) వాహనాలు కడిగే స్థలం ............................

2) వాహనాల రాకపోకలను సజావుగా చేసేవారు. ............................

3) ఇంటింటికి ఉత్తరాలు, పార్సల్ తెచ్చేవారు. ............................

4) వస్తువులు అమ్మేవారు. ............................

5) బస్సులో టికెట్ ఇచ్చేవారు. ............................

6) ధాన్యం పండించేవారు. ............................



**4. నీవు పెద్దయ్యాక ఎవరిలా కావాలనుకుంటున్నావు?**

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5. పట్టిక పూర్తి చేయుము.

| వ్యక్తి | పని | ఉపయోగం |
|---|---|---|
| ఉపాధ్యాయుడు | పిల్లలకు చదువులో సహాయం చేయును | పిల్లలు మేధావులు అవుతారు |
| రైతు | ______ ______ | ఆహార ధాన్యాలు లభిస్తాయి |
| ______ | వ్యాధులకు చికిత్స చేయును. | మన వ్యాధులు నయమవుతాయి |
| పారిశుధ్య కార్మికుడు | రోడ్లు శుభ్రం చేయును. | ______ ______ |
| ట్రాఫిక్ పోలీస్ | ______ ______ | వాహనాల రాకపోకలు (ట్రాఫిక్) సజావుగా ఉంటుంది |
| పోస్ట్‌మన్ | ______ ______ | ప్రజలకు సకాలంలో ఉత్తరాలు మరియు పార్సిల్ అందుతాయి |
| దుకాణదారుడు | రోజువారీ వినియోగ వస్తువులను విక్రయించును | ______ ______ |
| తోటమాలి | ______ ______ | తోట అందంగా ఉంటుంది చక్కగా సుశోభితమవుతుంది |
| ఎలెక్ట్రీషియన్ లేదా విద్యుత్ కార్మికుడు | విద్యుత్ పరికరాలను మరమత్తు చేయును | ______ ______ |
| ప్లంబర్ | నల్లలు/కుళాయిలు మరమత్తు చేయును | ______ ______ |

అ.ల. 1
సా. 1.2
అ.ని. 6

• వివిధ వ్యక్తుల పనుల ఉపయోగాన్ని చెప్పండి.

◈ నాకు నచ్చిన పని

**6. కింద ఇవ్వబడిన వివిధ వృత్తుల వారి పనులలో నీకు నచ్చిన పని కింద ✓ ఇలా గుర్తు పెట్టండి.**













- విద్యార్థులకు నచ్చిన పని గురించి వివరాలు అడగండి.
- వివిధ వృత్తుల పాత్రాభినయము చేయించండి. వారు ఏ పని చేస్తున్నారో గుర్తించే ఆటను ఆడించండి.

# 9. హస్తకళ నైపుణ్యం

ఇతరుల పట్ల కలిగే భావాలను వ్యక్తపరచడానికి మరియు శుభాకాంక్షలు తెలుపడానికి గ్రీటింగ్ కార్డు ఉపయోగపడుతుంది.

## నా కృత్యం

### 1. గ్రీటింగ్ కార్డు తయారు చేయుట.

కింద ఇచ్చిన సామాగ్రి మరియు పరికరాలను ఉపయోగించి చిత్రంలోని క్రమానుసారంగా కృత్యం చేయుము.

### సామాగ్రి మరియు పరికరాలు

గులాబిరంగు కార్డుషీట్, తెలుపురంగు కార్డుషీట్, కత్తెర, బంక లేదా గ్లూ, స్కెచ్‌పెన్స్, గ్లిట్టర్ పెన్స్ మొదలగునవి.






**2. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు ఇవ్వడానికి గ్రీటింగ్ కార్డు తయారు చేయుము.**

**3. రంగు కాగితంతో పక్షిని తయారు చేయుము.**




- గ్రీటింగ్ కార్డు తయారు చేయుటకు అవసరమగు సామాగ్రి మరియు పరికరాలను తీసుకురమ్మని చెప్పండి.
- సామాగ్రి మరియు పరికరాలను సురక్షితంగా ఉపయోగించమని చెప్పండి.

**అ.ల. 4**
**సా. 4.1**
**అ.ని. 22**

◈ మట్టి వస్తువులను తయారు చేయడం.

**4. ఇచ్చిన సంఖ్యాక్రమానుసారం కృత్యం చేసి మట్టి మొబైల్‌ను తయారు చేయుము.**

**సామాగ్రి మరియు పరికరాలు**

1. మెత్తని మట్టి
2. నీరు
3. మట్టిని నానబెట్టుటకు పాత్ర
4. అలంకరణ కోసం రంగు
5. చేతులు తుడుచుకోవడానికి గుడ్డ
6. బ్రష్



1. మట్టిని తడుపుట



2. మట్టిని కలుపుట



3. చేతులతో ఆకృతిని ఇవ్వడం



4. వస్తువును ఎండబెట్టడం



5. వస్తువుకు రంగు వేయడం

అ.ల. 1
సా. 1.2
అ.ని. 7

- విద్యార్థులకు పండ్లు, వస్తువులు, బొమ్మలు మొదలగునవి తయారు చేయమని చెప్పండి.
- విద్యార్థులు తయారు చేసిన వస్తువులతో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేయాలి.

# 10. మన ప్రవర్తన - సానుకూల ప్రవర్తన

రాహుల్ ఆటలు ఆడుకోవడం అయిన తర్వాత ఆటబొమ్మలను చక్కగా వాటి చోటున సర్దిపెట్టాడు. ఇది చూసి అతని తల్లి చాలా సంతోషించి అతన్ని మెచ్చుకున్నది. అనన్య పొరపాటున తాతగారి కళ్ళజోడుకు తన కాలు తగిలింది. కాని వెంటనే క్షమించండి అని చెప్పి వాటిని ఎత్తి చక్కగా సర్దిపెట్టింది. ఇవి సకారాత్మక/ సానుకూల ప్రవర్తనకు ఉదాహరణలు.

## నా కృత్యం

### సానుకూల ప్రవర్తన అంటే మంచి ప్రవర్తన

**1. కింది చిత్రాలను గమనించి సరియైన ప్రవర్తన కలిగిన చిత్రం కింద ✓ ఇలా గుర్తు పెట్టుము.**



☐



☐



☐



☐



☐



☐



## 2. నీవు ఏమి చేస్తావు?

1. తాతయ్య వార్తాపత్రిక చదువుటకు కళ్ళజోడు వెదుకుచున్నాడు.

2. అమ్మ బజారు నుంచి సామాగ్రితో నింపిన సంచి తెస్తున్నది.

3. నాన్న ఆఫీసు నుంచి ఇంటికి వచ్చాడు.

4. ఇంటికి చుట్టాలు వచ్చారు.

5. ఇంట్లోని ఒక గదిలో ఎవరూ లేరు. అయినను లైటు, ఫ్యాను పనిచేస్తూనే ఉన్నాయి.

6. రోడ్డు మీద అరటి తొక్క పడి ఉంది.

7. ఇంట్లో వార్తాపత్రికలు, మాసపత్రికలు మరియు పుస్తకాలు చిందరవందరగా పడి ఉన్నాయి.

8. కుండీలోని మొక్క ఎండిపోతుంది.

9. బ్యాగు కింద పడిపోయి అందులోని నోట్‌బుక్‌లు, పుస్తకాలు బయటకు వచ్చాయి.

10. ఇంట్లోని నీళ్ళ కుళాయి తెరిచే ఉంది.

అ.ల. 2
సా. 2.1
అ.ని. 08

- చిత్రాల ఆధారంగా సానుకూల ప్రవర్తన గురించి చర్చింపజేయండి.

## ◈ సానుకూల అనుకరణ

కుటుంబం మరియు సమాజంలోని వ్యక్తుల మంచి గుణాలను, అలవాట్లను పరిశీలించి ఆవిధంగానే నడుచుకోవడాన్ని సానుకూల అనుకరణ అంటారు.









### నా కృత్యం



**నీ కుటుంబంలోని పెద్దల యొక్క ఏ మంచి నడవడికను అనుకరిస్తావో రాయుము.**

______________________________

______________________________

______________________________

- అనుకరణ విషయం గురించి చర్చింపజేయుము. అందులోని సానుకూల ప్రవర్తనకు సంబంధించిన కృత్యాలను అభినయింపజేయుము.

అ.ల. 2
సా. 2.1
అ.ని. 0.9

# 11. కుటుంబం మరియు రక్షణ

## నా కృత్యం



### 1. పాట పాడుదాం పదండి:



నా కుటుంబం భవ్య కుటుంబం,
ప్రేమను పంచే నా కుటుంబం,
అమ్మా-నాన్న, అక్క-అన్న
ఇంటి పెద్దలు నానమ్మ-తాతయ్య



ఇంటి రక్షణ - మా బాధ్యత ,
జాగ్రత్తగా ఉంటాం మేమంతా
అపరిచితున్ని గుమ్మవద్దే ఆపేద్దాము
కుటుంబ రక్షణ నియమాలను పాటిద్దాము



నీటి కుళాయైన, విద్యుత్ మరియు గ్యాస్ బటన్లు
జాగ్రత్తగ వాడుదాం మేమందరము!
బయటకు వెళ్ళేటప్పుడు తలుపుకు తాళం వేద్దాము
ద్వారం, కిటికీలు మూసేద్దాము.

ఒకరినొకరం జాగ్రత్తగా ఉంటాము
నా ఇంటి రక్షణే ప్రాముఖ్యము

**మన ఇంటి రక్షణ ఇంట్లోని ప్రతి సభ్యుని బాధ్యత.**

- కుటుంబం మరియు సభ్యుల రక్షణకు సంబంధించి ఒక చిన్న సందర్భాన్ని చెప్పి అభినయము చేయించండి.

## 2. చెప్పుకోండి చూద్దాం.

1) అపరిచిత వ్యక్తి గుమ్మం వద్దకు వచ్చినప్పుడు నీవేమి చేస్తావు?

........................................................................................................

2) ఇంటి నుంచి బయటకు వెళ్ళునపుడు నీవేమి జాగ్రత్తలు తీసుకుంటావు?

........................................................................................................

3) నీటి కుళాలు లేదా విద్యుత్ పరికరాలు వాడునపుడు నీవేమి జాగ్రత్తలు తీసుకుంటావు?

........................................................................................................

4) మీ ఇంటిలో రక్షణ కొరకు అమ్మ-నాన్న ఏమి చేస్తారు?

........................................................................................................

5) కుటుంబ రక్షణకు ఏమి చేయాలని నీకు అనిపిస్తుంది?

........................................................................................................

## 3. ఏయే సందర్భాల్లో రక్షణ తీసుకోవాల్సి ఉంటుందో రాయము.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 4. నీ నోటుబుక్కులో కింది సంప్రదించు నంబర్లు (మోబైల్ నంబర్లు) రాసి కంఠస్థం చేయుము.

* అమ్మ –
* నాన్న –
* ఇరుగు పొరుగు లేదా బంధువులు –
* తరగతి ఉపాధ్యాయులు –
* ప్రధానోపాధ్యాయులు –

### అత్యవసర పరిస్థితి నంబర్లు

* పోలీస్ – 100
* అంబులెన్స్ – 102
* పిల్లలు మరియు తల్లుల కోసం అంబులెన్స్ – 108
* అగ్నిమాపక దళం – 101
* చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ –1098



• విద్యార్థులు చెప్పిన జవాబులపై చర్చించండి.

## ప్రథమ చికిత్స పెట్టె

మీ కుటుంబ సభ్యులలో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు ప్రథమ చికిత్స పెట్టె ఉపయోగపడుతుంది. కోతలు, గీరికలు, కాలిన గాయాలు లేదా ఇతర గాయాలైనప్పుడు ఇంట్లోనే తాత్కాలిక మరియు అత్యవసర చికిత్స అందించడానికి మీరు ఈ పెట్టెలోని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇంట్లోని పెద్దవారి పర్యవేక్షణలో మాత్రమే ప్రథమ చికిత్స పెట్టెలోని వస్తువులను వాడండి.

### ప్రథమ చికిత్స పెట్టెలోని ముఖ్యమైన వస్తువులు

**దూది, ఆయింట్‌మెంట్, (గాయాలు, కాలిన చర్మం మొదలైన వాటిపై పూయడానికి), గాయాలపై కట్టుకట్టడానికి (బ్యాండేజ్‌లు), కత్తెర, థర్మామీటరు, బిటాడిన్, డెటాల్, సేఫ్టీ పిన్‌లు, రుమాలు, జలసంజీవని (ఓరల్ రీ హైడ్రేషన్ సొల్యూషన్) మొదలైనవి.**



**5. కింది వస్తువులు దేనికి ఉపయోగిస్తారో దానికి ఎదురుగానున్న గడిలో ✓ ఇలా గురుపెట్టండి.**

| వస్తువులు | 1. | | లేదా | 2. | |
|---|---|---|---|---|
| శుభమైన దూది | గాయాన్ని శుభ్రపరచడం | | ఉష్ణోగ్రత కొలుచుట | |
| కత్తెర | బ్యాండేజ్ కత్తిరించుట | | లేపనం కత్తిరించుట | |
| జలసంజీవని (ORS) | బలహీనతలో త్రాగటానికి | | గాయం కడుగుటకు | |
| ఉప్పు నీరు | జ్వరం వచ్చినపుడు తలపై మడత పెట్టుటకు | | గాయంపై పెట్టుటకు | |
| బిటాడిన్ ఆయోడిన్ | సూక్ష్మ క్రిములను నివారించడానికి | | షర్బత్ తయారు చేయటకు | |

**6. సరియైన చిత్రం కింద ✓ ఇలా గుర్తు పెట్టుము.**

| | | |
|---|---|---|
| గాయంపై కట్టు కట్టుటకు ఉపయోగిస్తారు |  బ్యాండేజి |  కాగితం |
| | | |
| గాయంపై పూయుటకు ఉపయోగిస్తారు |  ఆయింట్‌మెంట్ (లేపనం) | ఉప్పు  |
| | | |
| ఉష్ణోగ్రతను కొలుచుటకు ఉపయోగిస్తారు |  స్కేలు |  థర్మమీటరు |
| | | |

**7. కింది పరికరాల చిత్రాలను పరిశీలించి వాటి ఉపయోగం గురించి వివరాలు సేకరించుము.**



రక్తంలోని చక్కెరను కొలిచే యంత్రం



రక్తంలోని ఆక్సిజన్‌ను కొలిచే యంత్రం


రక్త పీడనం కొలిచే యంత్రం

- ప్రథమ చికిత్స పెట్టెలోని వస్తువులను పరిచయం చేయండి. వాటి ఉపయోగం చెప్పండి. ఆ వస్తువులను ప్రత్యక్షంగా ఉపయోగించుటకు అవకాశం ఇవ్వండి. అందులోని వస్తువులు ఎలా వాడాలో ప్రాత్యక్షికంగా చూపండి.
- గడువు తది (ఎక్స్‌పైరీ డేట్) చూసుకొని సరియైన వస్తువులను పెట్టండి

అ.ల. 2
సా. 2.1
అ.ని. 10

# 12. సామాజిక ప్రవర్తనా నియమావళి

మనం పరిసరాలలో తిరిగేటప్పుడు మన కొన్ని చర్యలు ఇతరులకు అసౌకర్యం కలిగించవచ్చు. కావున ఇతరులకు అసౌకర్యం కలిగించే ప్రవర్తనను మనం నివారించాలి.

## నా కృత్యం

**1. కింది చిత్రములను చూడుము. సరియైన కృత్యం కింది గడిలో ✓ మరియు సరికాని కృత్యం కింది గడిలో ✕ ఇలా గుర్తు పెట్టుము.**

















• సముచిత సామాజిక ప్రవర్తన గురించి చర్చించండి. ముచ్చటించండి మరియు ఒక జాబితాను తయారు చేయండి.

2. తప్పు, ఒప్పుల కృత్యాలను గుర్తించుము. ఒప్పు గల కృత్యం ఎదురు గడిలో ✓ మరియు తప్పుగల కృత్యం గడి ఎదురుగా ✗ ఇలా గుర్తు పెట్టుము.

1) హాస్పిటల్‌లో బిగ్గరగా మాట్లాడాలి. ☐

2) రోడ్డు దాటునపుడు జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించాలి. ☐

3) సార్వజనిక ఉద్యానవనాల్లో పూలను తెంపాలి. ☐

4) జంతువులు, పక్షులకు హానికలిగించవద్దు. ☐

5) రోడ్డుపై ఉమ్మివేయవద్దు. ☐

3. చిత్రాన్ని పరిశీలించి, నీవు ఏమి చేయుదువో రాయుము.



1) మిత్రుడు పాఠశాలలో (బెంచిపై) బల్లపై విభాగినితో గీరుచున్నాడు.

– ..............................................................................

2) సార్వజనిక ప్రదేశంలోని నీటి కుళాయి కట్టివేయలేదు. అందునుంచి నీరు కారుతుంది.

– ..............................................................................





3) బస్సులో ముసలితాత నిలబడి ఉన్నాడు. నీవేమో సీటుపై కూర్చున్నావు.

– ..............................................................................

**4. చిత్రాలను పరిశీలించి రహదారి నియమాలను గూర్చి చర్చించుము.**













- రహదారి నియమాల వివరాలను తెలుపండి. కార్లలో పిల్లలు సీటు బెల్టులు ధరించడం. ద్విచక్ర వాహనాలపై చిన్న పిల్లల కొసం బేబీ క్యారియర్‌లను ఉపయోగించడం. ఇలాంటి భద్రతా సమాచారాన్ని చెప్పండి.
- రహదారి నియమాలపై పాత్రాభినయం చేయించండి.

రోడ్డుపై రవాణ సజావుగా నడుచుటకు రహదారి నియమాలు మరియు చిహ్నాలు తయారు చేయబడినవి ఈ రహదారి నియమాలను అందురూ తప్పక పాటించాలి.

**5. నీ పరిసరాలలో రోడ్డుపై వెళ్ళునప్పుడు కింది చిహ్నాలు కనిపిస్తాయో చూడండి. వాటి వివరాలు తెలుసుకోండి.**

1) ఆగుము




2) ముందు పాఠశాల ఉంది



3) ప్రవేశం నిషేధం



4) ఇరుకైన వంతెన



5) రైల్వే మార్గం (రైల్వే క్రాసింగ్)



6) వాహనాలు నిలుపుట నిషేధించబడినది (నో పార్కింగ్)



7) గతిరోధకం (స్పీడ్ బ్రేకర్)



8) పాదచారుల మార్గం (జీబ్రా క్రాసింగ్)



9) ముందుకు వెళ్ళుట నిషేధం



10) హార్న్ కొట్టడం నిషేధం



**6. తెలిసిన రహదారి చిహ్నాలను కార్డు బోర్డు సహాయంతో తయారు చేసి నీ పాఠశాల పరిసరాలలో పెట్టండి.**

అ.ల. 2

సా. 2.1

అ.ని. 11

- ట్రాఫిక్ పోలీసులతో ముఖాముఖి ఏర్పాటు చేయండి.
- రహదారి చిహ్నాల ఫ్లాష్‌కార్డులు తయారు చేయించి ఆటను ఆడించండి.

# 13. అత్యవసర పరిస్థితులలో ప్రవర్తన

అత్యవసర పరిస్థితి అనగా ఆకస్మికంగా ప్రకృతి సిద్ధంగా లేక మానవ నిర్మితంగా సంభవించే విపత్తును అత్యవసర పరిస్థితి అంటారు. ఇందులో భూకంపాలు, వరదలు, ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు మొదలైనవి ఉంటాయి.




## నా కృత్యం

**1. చిత్రాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయుము.**

1) ఇంతమంది ప్రజలు ఎందుకు గుమిగూడారు? ....................

2) ఫోన్ ఎవరికి చేసి ఉండవచ్చు? ....................

3) ఏ వాహనం వచ్చింది? ....................

4) అగ్నిమాపక దళం వారి ఫోన్ నంబర్ ఏమిటి? ....................

5) అగ్నిమాపక దళం వారిని ఎందుకు పిలిచారు? ....................

## 2. నీకు తెలిసిన ప్రకృతి వైపరీత్యాల మరియు మానవ నిర్మిత వైపరీత్యాల పేర్లు రాయుము.

| ప్రకృతి వైపరీత్యాలు | మానవ నిర్మిత వైపరీత్యాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |

## 3. అత్యవసర పరిస్థితిలో మన ప్రవర్తన ఎలా ఉండాలో రాయుము.

### ◈ అత్యవసర పరిస్థితిలో ఉపయోగపడే ఫోన్ నంబర్లు

పోలీస్ –100

అగ్నిమాపక దళం – 101

చైల్డ్ హెల్ప్‌లైన్ – 1098




అంబులెన్స్ – 102, 108

- అత్యవసర పరిస్థితి భావనను వివరించండి. భూకంపం, వరదలు, గోడ కూలిపోవడం, ప్రమాదాలు వంటి ఇతర అత్యవసర పరిస్థితులలో ఎలా ప్రవర్తించాలో ప్రాత్యక్షికం చేయించండి
- అగ్నిమాపక దళం, అంబులెన్స్ సిబ్బందిని ప్రత్యక్షంగా పిలిచి ముఖాముఖి చేయించండి.

అ.ల. 2
సా. 2.1
అ.ని. 12

# 14. ఆత్మరక్షణ: మంచి స్పర్శ/చెడు స్పర్శ

**మంచి స్పర్శ**

ఏ స్పర్శ ద్వారా మనకు
భద్రత మరియు
ఆనందం కలుగుతుందో
అంటువంటి స్పర్శ.







**చెడు స్పర్శ**

ఏ స్పర్శ ద్వారా
అసౌకర్యం, భయం లేదా
సిగ్గుగా అనిపించే స్పర్శ.







- చిత్రాల సహాయంతో ఆత్మరక్షణ అర్థాన్ని వివరించండి. మంచి స్పర్శ – చెడు స్పర్శను గురించి వివరించండి.

## ◈ ఆత్మరక్షణ నియమాలు

ఆపద సమయంలో లేదా అభద్రతా పరిస్థితులలో కింది ఆత్మరక్షణ నియమాలను గుర్తించుకోండి.



1. నీ శరీరంపై నీకు మాత్రమే హక్కు ఉంది.
నీ అనుమతి లేకుండా నిన్ను స్పర్శించే/
తాకే హక్కు ఎవరికీ లేదు.



2. నీ తల్లిదండ్రుల వద్ద ఏ విషయమైనను దాచవద్దు.




3. ఆపద సమయంలో వద్దు అనండి – ఎవరేని అనుచితంగా తాకడానికి ప్రయత్నిసే భయపడకుండా గట్టిగా అరవండి లేదా వద్దు అని అరవండి.



4. ఎవరైనా ఏదేని ఒక స్పర్శను గుప్తంగా ఉంచమని చెబుతున్నారంటే అది కచ్చితంగా చెడు స్పర్శనే (బ్యాడ్ టచ్) అయి ఉంటుంది.



5. అన్ని స్పర్శలు ఎల్లప్పుడు చెడ్డవి కావు.



**6.** మీకు అభద్రతా అనిపించినపుడు అక్కడి నుంచి పరుగెత్తి వెంటనే సురక్షిత ప్రదేశానికి లేదా జన సమ్మర్ధనం ఉన్నచోటకు పారిపోండి.



**7.** మీరు నమ్మే వారికి (అమ్మ, నాన్న ఉపాధ్యాయులు, పోలీసులు) జరిగిన విషయాన్ని చెప్పండి. ఎవరికైనను మీ మాట వినేంత వరకు చెబుతూనే ఉండండి.




- మంచి, చెడు స్పర్శల గురించి చర్చింపజేయండి.
- ఆత్మరక్షణ ఎలా చేసుకోవాలో చర్చించండి. పాఠశాలలో దర్శనీయ ప్రదేశంలో (దృష్టిపడే చోట) బాలల హెల్ప్‌లైన నంబర్, మానోదర్పణ్, టెలీమానస్ హెల్ప్‌లైన్ నంబర్లు ప్రదర్శించడం అనివార్యం.
- పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె గురించి సమాచారం ఇవ్వండి.

అ.ల. 2
సా. 2.3
అ.ని. 13

# 15. పరిసరాలలోని వృత్తుల పరిచయం

ప్రతి వ్యక్తి ఏదో ఒక పని చేసి తన మరియు కుటుంబాన్ని పోషిస్తుంటాడు. దీనినే వృత్తి అని అంటారు.

## నా కృత్యం

**1. కింది చిత్రాలను పరిశీలించి ఆ వృత్తుల గురించి సమాచారాన్ని చెప్పుము.**















**2. పైన ఉన్న చిత్రాలకు అదనంగా కొంతమంది వృత్తులవారి చిత్రాలను సేకరించి అతికించండి.**

అ.ల. 2
సా. 2.3
అ.ని. 14

- పాఠశాలకు దగ్గరలో వ్యాపార/వృత్తి ప్రదేశానికి క్షేత్ర దర్శనానికి తీసుకెళ్ళి సంబంధిత వ్యాపారవేత్తను/వృత్తిచేయువానిని ఇంటర్వ్యూ (ముఖాముఖి) చేయండి.

## ◈ పరిసరాలలోని సాంప్రదాయక వృత్తులు

ఏ వృత్తులు తరతరాలుగా కొనసాగించబడుతాయో ఆ వృత్తులను సాంప్రదాయక వృత్తులు అంటారు.

### నా కృత్యం



### 1. నేనేం చేస్తున్నాను?



నేను ...............................................................



నేను ...............................................................



నేను ...............................................................



నేను ...............................................................



నేను ...............................................................



నేను ...............................................................

**2. నీకు తెలిసిన వివిధ సాంప్రదాయక వృత్తుల జాబితా తయారు చేయుము.**

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

**3. మీ ఇల్లు / పాఠశాలకు సమీపంలో ఉన్న ఒక సాంప్రదాయక వృత్తిని చేయు చోటును సందర్శించండి. అక్కడ పనిచేయువారి ద్వారా వారి పనుల గురించి సమాచారాన్ని తీసుకొనునపుడు కింది ప్రశ్నలను ఉపయోగించుము.**

1) మీరు ఏ పని చేస్తారు?

2) దీనికి మీకు ఏయే సామగ్రి అవసరం?

3) మీ తాత-ముత్తాతలు కూడా ఇదే వృత్తి చేసేవారా?

4) మీరు ఏయే వస్తువులను/ఉత్పత్తులను తయారు చేస్తారు?

5) తయారు చేసిన వస్తువులను మీరు ఎక్కడ అమ్ముతారు?

◆ **లభించిన సమాచారాన్ని ఇచట నమోదు చేయండి.**

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

- చిత్రాలను చూపి అందులోని వృత్తులను వివరించి చెప్పండి.
- ఈ వృత్తులను సాంప్రదాయక వృత్తులు అని ఎందుకు అంటారో చెప్పండి. అలాగే ఇతర సాంప్రదాయ వృత్తుల గురించి సమాచారాన్ని తెలుపండి.
- పాఠశాలకు సమీపంలోని సాంప్రదాయక వృత్తులు చేసే వారిని కలిసి వారిని ఇంటర్వ్యూ చేయమని చెప్పండి.

అ.ల. 3

సా. 3.1

అ.ని. 15

### ◈ పరిసరాలలోని ఆధునిక వృత్తులు

మారుతున్న కాలానికి మరియు మారుతున్న అవసరాలకు అనుగుణంగా వృత్తులలో కూడా మార్పు జరిగినది. ఇలా కొత్త స్వరూపంగల వృత్తులను ఆధునిక వృత్తులు అంటారు.

## నా కృత్యం

### 1. కింది చిత్రాలలోని వృత్తులను గుర్తించి రాయుము.




....................................................................................................



..................................................





..............................................................

..............................................................



**2. ఆధునిక వృత్తుల చిత్రాలను సేకరించి అతికించండి.**

**3. సమీపంలోని ఆధునిక వ్యాపార/వృత్తి ప్రదేశాన్ని సందర్శించి అక్కడ పనిచేసే వారిని ప్రశ్నించుటకు ప్రశ్నావళిని తయారు చేయుము. ముఖాముఖి తీసుకొని ఇచట నమోదు చేయుము.**

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

అ.ల. 3

సా. 3.1

అ.ని. 16

- ఆధునిక వృత్తుల గురించి సమాచారాన్ని ఇవ్వండి.

## ◈ వృత్తులలో భేదం

### నా కృత్యం

**1. ఇచ్చిన చిత్రాలను పరిశీలించి అందులోని భేదాలను గుర్తించండి.**

















- ఒకే రకమైన రెండు వృత్తులలోని తేడాలను చిత్రాల ద్వారా అడగండి

## 2. పద–పజిల్

క్రమరహితంగా ఇచ్చిన అక్షరాలను సరిగా కలిపితే తయారైన వృత్తి ఏమిటో గుర్తించుము.

1. సం న శు వ ర్ధ ప –
2. మ ని ప ట్టి –
3. గు ప రం ని –
4. ణ ర వా
5. ప బె ని స్త –

## 3. కింది గడులలో వృత్తలవారి పేర్లు శోధించుము

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఇం | జ | నీ | రు | పా | చి | త్ర | కా | రు | డు |
| ట | హి | రా | న | సో | కా | చ | పో | ప | ఖ |
| గొ | ఆ | గ్ని | వీ | రు | డు | క | లీ | డా | వా |
| కా | ర్రై | ణ | రై | మ | ఉ | ట | స్ | క్త | ఋ |
| ర్మి | గొ | ల | డ | తు | య | ప | ర | రు | ద్య |
| కు | బం | జ | కా | కం | సా | లి | ధ్యా | ఘ | కా |
| డు | ద | ట్రో | వ | ప | క్ష | ల | ష | యు | రు |
| కా | చ | బ | తు | ధ | రి | సై | ని | కు | డు |
| పా | వా | ట | న | దు | కా | ణ | దా | రు | డు |

అ.ల. 3
సా. 3.1
అ.ని. 17

- సాంప్రదాయక మరియు ఆధునిక వృత్తులలో భేదం వివరించండి.

# 16 . శ్రమప్రతిష్ఠ

ప్రతి వ్యక్తి ఏదో ఒక వృత్తిపని చేసి డబ్బు సంపాదిస్తుంటారు. ప్రతి వస్తువును మనమే స్వయంగా తయారు చేయుట అసాధ్యమైనది. అందు గురించి ఒకరికొకరు సహాయం తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరి పని ముఖ్యమైనదే.

ఉదాహరణకు:

1. స్వచ్ఛత కార్మికుడు చెత్తను సేకరిస్తాడు
2. రైతు ధాన్యం పండిస్తాడు.
3. ఉపాధ్యాయుడు పాఠాలు బోధించి విద్యార్థులకు అధ్యయనంలో సహాయపడుతాడు.
4. ఫైర్‌మన్ మంటలను ఆర్పును.
5. డాక్టర్ ఔషధోపచారం చేయును

- **ప్రతి వ్యక్తి పని చేయుటవలన మన జీవనం సజావుగా సాగుటకు సహాయపడుతాయి.**
- **ప్రతి ఒక్కరి పనిని మనం గౌరవించవలెను.**

## నా కృత్యం

1) నీ పాఠశాలలోని పనిచేసే ప్యూన్, ఆయా, స్వచ్ఛత కార్మికునికి ఇవ్వడానికి కాగితంతో తయారు చేసిన పూలగుచ్ఛ తయారు చేసి వారికి ఇచ్చి ధన్యవాదాలు చెప్పండి.
2) సైనికులకు పంపడానికి రాఖీ తయారు చేసి దానికి సంబంధించి సందేశాన్ని తయారు చేసి రాయుము.





- వృత్తుల వారు, సహాయకులు పనులు చేయకపోతే ఏమౌతుందో చర్చించండి.
- పని మరియు పనిచేసే వారిని గౌరవించడం అత్యవసరమని చెప్పాలి.
- పుష్పగుచ్ఛం, రాఖీ, గ్రీటింగ్ కార్డు తయారు చేయించండి.

అ.ల. 2
సా. 3.1
అ.ని. 18

# 17. హస్తకళా నైపుణ్యం

## రంగు కాగితాలతో పుష్పగుచ్ఛం

కాగితంతో అనేక రకాల ఆకర్షణీయ నిర్మాణాలు తయారు చేయవచ్చును. స్నేహితులకు మన చేతులతో తయారు చేసిన పుష్పగుచ్ఛం ఇచ్చినచో కచ్చితంగా వారికి అది ఎంతో నచ్చుతుంది. కావున రంగు రంగుల కాగితాలతోను ఉపయోగించి మనం పూల పుష్పగుచ్ఛము తయారు చేయబోతున్నాము.



## నా కృత్యం

ఈ కింది పరికరాలు మరియు సామాగ్రి ఉపయోగించి చిత్రంలోని క్రమానుసారం కృత్యం చేయుము.

**సామాగ్రి మరియు పరికరాలు:-** కార్డ్‌షీట్, తెలుపురంగు టిష్యు పేపర్, వేర్వేరు రంగుల్లోని పలుచని కాగితపు ముక్కలు, బంక, స్కెచ్ పెన్నులు మొదలగునవి.




అ.ల. 4

సా. 4.1

అ.ని. 21.2

- పుష్పగుచ్ఛం తయారుచేయుటకు అవసరమగు సామగ్రిని తీసుకురమ్మని చెప్పండి. నమూనాలో ఇచ్చిన విధంగా పుష్పగుచ్ఛం తయారు చేయించండి.

# 18. పశుపక్ష్యాదుల సంబంధ వృత్తి

ప్రాచీనకాలం నుంచి మానవుడు జంతువులు మరియు పక్షులతో స్నేహం చేస్తూ వాటిని వ్యవసాయం రవాణ, ఆహారం మరియు ఇతర అవసరాల కోసం ఉపయోగించేవాడు. గ్రామాలలో మరియు నగరాల సమీపం లో కొన్ని కుటుంబాలు ఆవులు మరియు గేదెలు, కోళ్ళు లేదా మేకలు, గొర్రెలను పెంచే వృత్తి చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటారు. మనకు నిత్యం లభించే పాలు, గ్రుడ్లు, తేనె మరియు ఇతర కొన్ని ఆహారపదార్థాలు జంతువుల నుంచి లభిస్తాయి. ఈ పదార్థాలను అమ్మి వివిధ వృత్తులు చేయబడుతాయి. ఉదా. పాడి పరిశ్రమ, కోళ్ళపెంపకం, తేనె విక్రయం మొదలగునవి.

## నా కృత్యం



**1. దిగువన పశు-పక్షుల చిత్రాలు ఇవ్వబడినవి. చిత్రాలను పరిశీలించుము. పశు-పక్షుల ద్వారా మనకు కలిగే లాభాలు రాయుము.**

| పశు/పక్షి చిత్రం | ఉపయోగం |
|---|---|
|  | ................................<br>................................<br>................................<br>................................ |
|  | ................................<br>................................<br>................................<br>................................ |
|  | ................................<br>................................<br>................................<br>................................ |
|  | ................................<br>................................<br>................................<br>................................ |

| | |
|---|---|
|  | |
|  | |
|  | |
|  | |

**2. నీ పరిసరాలలోని జంతువులను పరిశీలించి వాటి ఉపయోగాలను చెప్పుము.**

1. కుక్క ..........
2. పిల్లి ..........
3. ఎద్దు ..........
4. వానపాము ..........
5. గాడిద ..........

**పశు పక్ష్యాదుల సంబంధ వృత్తులు:**

**3. కింది చిత్రాలను పరిశీలించి ఆ విషయంలో అధిక సమాచారం చెప్పుము.**











4. **నీ పరిసరాలలోని పశు-పక్ష్యాదుల సంబంధ వృత్తుల ప్రదేశాలను సందర్శించండి.**

**క్షేత్ర దర్శన ప్రదేశం:**

1. పాడి పరిశ్రమ కేంద్రం/డేరి
2. కుటీర కోళ్ళ పెంపకం/పౌల్ట్రీఫార్మ్
3. కుటీర గొర్రెల లేదా మేకల పెంపకం/గోట్‌ఫార్మ్
4. తేనెటీగల పెంపక కేంద్రం

**క్షేత్ర దర్శనం తర్వాత ప్రశ్నల ఆధారంగా సమాచారం రాయుము**

- ఏ జంతువులు లేదా పక్షులను పెంచుతున్నారు? వాటి పేర్లు రాయుము.

........................................................................................................

- వాటికి ఏ ఆహారం ఇస్తున్నారు?

........................................................................................................

- వాటిని ఎలా జాగ్రత్తగా చూసుకుంటున్నారు?

........................................................................................................

- ఏ జంతువుల నుంచి ఏం ఉత్పత్తి లభిస్తుందో చూసి రాయుము.

........................................................................................................

- ఆ ఉత్పత్తుల నిలువ మరియు అమ్మకం ఎలా చేయబడుతుంది?

........................................................................................................

- నీకు ఏ వృత్తి చేయడం ఇష్టం? ఎందుకు?

........................................................................................................

5. **నీ పరిసరాలలో/గ్రామంలో ఏయే వృత్తులు ఉన్నాయో? రాయుము.**

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

6. **కింది అంశాల ఆధారంగా నీ పరిసరాలలోని ఒక వృతి పని చేసేవాని సమాచారం రాయుము.**

**అంశాలు:**
- వృతి చేసేవారి పేరు
- ఏం పని చేస్తాడు
- ఎప్పటి నుంచి
- పని యొక్క ఉపయోగం
- కుటుంబంలోని ఎవరెవరు వృత్తిపనిలో సహాయం చేస్తారు

7. **జతపరుచుము: జంతువులు మరియు వాటి ద్వారా లభించే వస్తువులు.**

| అ | జవాబులు | బ |
|---|---|---|
| ఆవు | | తేనె |
| తేనెటీగ | | ఉన్ని |
| కోడి | | పాలు |
| గొర్రె | | గ్రుడ్లు |



- పరిసరాలలోని పశు-పక్ష్యాదుల సంబంధ వృత్తుల ప్రదేశాలకు విద్యార్థుల కోసం క్షేత్ర దర్శనం చేయుము
- క్షేత్ర దర్శనం ఏర్పాటు చేయుట అనివార్యం

అ.ల. 3
సా. 3.2
అ.ని. 20

# 19. మత్స్య వృత్తి

నదులు, కాలువలు, ఆనకట్టలు, చెరువులు, సముద్రాలు అలాగే కృత్రిమ చెరువులలో చేపలు కనిపిస్తాయి. చేపలు పట్టడాన్ని గాలం వేయడం అంటారు. చేపలు పట్టడానికి యాంత్రిక పరికరాల మరియు వివిధ రకాల వలలను ఉపయోగిస్తారు. ఈ పద్ధతి ద్వారా ఒకేసారి అనేక రాకాల మరియు అధిక ప్రమాణంలో చేపలు లభిస్తాయి.

## వివిధ రకాల చేపలు



కట్ల చేప



మృగల్ చేప



ముల్లెట్ చేప



పాంప్లెట్ చేప



సుర్మై చేప



చానోస్ చేప

చేపలు మానవులకు పౌష్టికమైన ఆహారం. చేపలు త్వరగా పాడైపోతాయి. వాటిని ఎక్కువ కాలం మంచులో నిల్వచేస్తారు. తాజా చేపలు, ఎండబెట్టినవి మరియు ఉప్పువేసిన చేపలను కూడా ఆహారంగా ఉపయోగిస్తారు. తాజా చేపలకు బజారులో అధిక ధర లభిస్తుంది. చేపల వ్యాపారం వల్ల నగదు ఆదాయం లభిస్తుంది. ఇది స్థానిక స్థాయిలో ఉపాధిని కల్పిస్తుంది.

## నా కృత్యం

### 1. నీకు తెలిసిన చేపల పేర్లు చెప్పుము

అ.ల. 3
సా. 3.2
అ.ని. 20

- పరిసరాలలోని చేపల బజారును సందర్శించండి. విద్యార్థులను వివిధ రకాల చేపల గురించి సమాచారాన్ని సేకరించమని చెప్పండి.

## 2. సుశోభితం

దిగువనీయబడిన సామగ్రినుపయోగించి చిత్రాల క్రమానుసారం సుశోభితం చేయు కృత్యం చేయుము.

**సామగ్రి మరియు పరికరాలు :-** తెల్లని కాగితం, పెన్సిల్, వేరుశనగ పొట్టు, రంగులు, బ్రష్.










- వేరుశనగ పొట్టుతో వివిధ సుశోభిత అలంకార వస్తువులు తయారు చేయించండి.

# 20. అవసరమగు నైపుణ్యాలు

ఒక పనిని ప్రభావవంతంగా, ఉత్తమంగా చేయు సామర్థ్యాన్ని నైపుణ్యం అంటారు. ఏదేని విషయం గురించి కేవలం జ్ఞానం ఉంటే సరిపోదు. అయితే ఆ జ్ఞానాన్ని ఉపయోగించి ప్రత్యక్షంగా కార్యాన్ని ఉత్తమంగా నిర్వర్తించడం అవసరం.

ఉదా.- కంప్యూటర్ సమాచారాన్ని చదవడం అనగా జ్ఞానాన్ని సంపాదించడం. కానీ ప్రత్యక్షంగా కంప్యూటర్‌ను ఉపయోగించి పని చేయడమే నైపుణ్యం అవుతుంది.



- **హస్తనైపుణ్యం –** చేతుల సహాయంతో వివిధ పనులను సరిగా చేయగలగడం. ఇంటి పనులు చేయడం, కుట్టుపని చేయడం. ఉదా. హస్త నైపుణ్యంతో వస్తువులు తయారు చేయడం మొదలగునవి హస్తకళ నైపుణ్యాలు.



- **సంభాషణ నైపుణ్యం –** ఇతరులతో మాట్లాడునపుడు మీ ఆలోచనలు, భావాలు మరియు సమాచారాన్ని స్పష్టంగా, ప్రభావవంతంగా తెలియజేయగల సామర్థ్యం.
- **సాంకేతిక నైపుణ్యం –** ఏదేని ఒక విశిష్టమైన సాధనాన్ని, యంత్రాన్ని లేదా సాంకేతికతను ఉపయోగించి నిర్దోషంగా పని పూర్తిచేయగల సామర్థ్యం.



**<u>నైపుణ్యాల ప్రాముఖ్యత:</u>**

- **స్వయం సమృద్ధి/స్వాలంబన:** మనం ఇతరులపై ఆధారపడము
- **ఆత్మవిశ్వాసము:** ఏదేని పనిని ఉత్తమంగా చేయడం కుదిరినపుడు మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- **సృజనాత్మకత:** కొత్త కొత్త ఆలోచనలతో కొత్త పనులు చేయుటవలన సామర్థ్యం నిర్మాణమవుతుంది.

అ.ఉ. 4
సా. 4.1
అ.ని. 21

- నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించండి.

### ◈ హస్త నైపుణ్యం: గిఫ్ట్ బాక్స్

పండుగలు, పుట్టిన రోజులు లేదా ఇతర ముఖ్యమైన సందర్భాలలో మనం మన స్నేహితులకు బహుమతులు ఇస్తాము. ఈ బహుమతులను మనమే స్వయంగా తయారు చేసిన అందమైన పెట్టెలలో/బాక్స్‌లో ఇస్తే అవి మరింత విలువైనదిగా కనిపిస్తాయి. ఈ రోజు మనం కార్డ్ షీట్‌ను ఉపయోగించి ఒక చిన్న బహుమతి బాక్స్‌ను తయారు చేయుటను నేర్చుకుందాం.

## నా కృత్యం



**1. దిగువనీయబడిన సామాగ్రి మరియు పరికరాలను ఉపయోగించి చిత్రంలోని క్రమానుసారం కృత్యం చేయుము.**

**సామాగ్రి మరియు పరికరాలు:** కార్డుషీటు, కత్తెర, బంక (గ్లూ) స్కెచ్ పెన్స్ మొదలగునవి.

**కృత్య క్రమము:**



1


2


3


4


5


6


7


8




9



10



11



12



13



14



15



ఆకర్షణీయతను పెంచుటకు బొట్టు బిల్లలు, పూసలు మొదలగువాటిని ఉపయోగించుము.

## జాగ్రత్త

- కత్తెరను జాగ్రత్తగా వాడండి.

- గిఫ్ట్‌బాక్స్ కొరకు అవసరమైన సామాగ్రిని తీసుకురమ్మని చెప్పండి.
- వివిధ ఆకారాల కొలతలు తీసుకునేటప్పుడు అవసరమైనచోట మార్గదర్శనం చేయండి.

## 2. ఆకులు – పూలతో అలంకరణ

వివిధ రకాలు ఆకులు మరియు పూలతో అందమైన అలంకరణ చేయవచ్చును. అందుబాటులో ఉన్న ఆకులు మరియు పూలను రంగోళి ఉపయోగించి పూలమాలలు, తోరణాలు మరియు గజరాలను తయారు చేయవచ్చును.

కింది ఆకులు – పూలతో రంగోళి, అలంకరణల చిత్రాలు ఇవ్వబడినవి. నీకు నచ్చిన ఆకులు – పూలతో అలంకరణ లేదా రంగోళి తయారు చేయుము.














## ◈ సంభాషణ నైపుణ్యం

మన దైనందిన జీవనంలో మన చుట్టూ ఉన్న వివిధ వ్యక్తులతో మనం మాట్లాడుతాం. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడాన్ని సంభాషణ అంటారు. సంభాషణ సజావుగా సాగాలంటే సరైన పద్ధతిలో మాట్లాడటం అవసరం. దీనినే సంభాషణ నైపుణ్యం అంటారు.




### నా కృత్యం



### 1. సంభాషణను చదివి, అందులోని సరైనవి, సరికాని పదాలను గుర్తించుము.

- **మొదటి మిత్రుడు:** నాకు నీ దగ్గర ఉన్న కథల పుస్తకం చదువుకోవడానికి ఇస్తావా?
  **రెండవ మిత్రుడు:** అవును, ఇదిగో తీసుకో.
  **మొదటి మిత్రుడు :** ధన్యవాదములు. ..............................
- **అమ్మమ్మ:** అమ్మాయ్, ఈ చిరునామ చెప్పగలవా?
  **అమ్మాయి:** లేదు! నేను పనిలో ఉన్నాను. వేరే ఎవరినైన అడగండి.
  (విసుగెత్తిన గొంతుతో) ..............................
- **మహిళ:** నేను జనాభాలెక్కల కోసం వచ్చాను. ఇంట్లో పెద్దవాళ్ళు ఎవరైనా ఉన్నారా?
  **అబ్బాయి:** లేరు బాబాయి, అమ్మ నాన్నలు ఇప్పుడు ఇంట్లో లేరు.
  **మహిళ:** నీవు వివరాలు చెప్పగలవా?
  **అబ్బాయి:** (వినయంగా) లేదు బాబాయి, దయచేసి తర్వాత రండి. ..............................

- **ఉపాధ్యాయులు :** పిల్లలూ! మనం బాలల సభ ఏర్పాటు చేయాలి.

**అమ్మాయి:** అవునా సర్? బాలల సభ ఎప్పుడు నిర్వహించాలను కుంటున్నారు?

**ఉపాధ్యాయులు :** వచ్చే వారం తీసుకుందామా?

**అబ్బాయి:** సరే సర్! వచ్చే శుక్రవారం తీసుకుందాం.

**ఉపాధ్యాయులు :** అయితే.. ఎవరు సిద్ధంగా ఉన్నారు. బాలల సభలో పనుల బాధ్యత తీసుకోవడానికి?

**అమ్మాయి:** నేను సిద్ధంగా ఉన్నాను సర్.

**అబ్బాయి:** నేను కూడా సిద్ధంగా ఉన్నాను సర్. ..............................................

## 2. తగిన సంభాషణలు రాయము.

- వినియోగదారుడికి, దుకాణదారుడికి మధ్య సంభాషణ

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

- ఇంటికి అతిథులు వచ్చినపుడు వారితో జరిగే సంభాషణ.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

అ.ల. 4

సా. 4.1

అ.ని. 23

- వేర్వేరు విషయాలపై సంభాషణ తయారు చేయుము.

## సాంకేతిక నైపుణ్యం

పనిముట్లు/సామాగ్రి సహాయంతో పనిని సమర్థవంతంగా చేసే సామర్థ్యాన్ని సాంకేతిక నైపుణ్యం అంటారు.

## సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యత

పనిలో పరిణతి

సమయ పొదుపు

సాంకేతిక నైపుణ్యం

ఇతర పనులలో ఉపయోగం

తక్కువ శ్రమతో పని

### నా కృత్యం



**1. ఇంట్లోని సాంకేతిక సాధనాల జాబితా తయారు చేయుము.**

......................................................................................................................

......................................................................................................................

**2. దైనందిన జీవనంలో సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించే ప్రాధాన్యతను చెప్పుము.**

......................................................................................................................

......................................................................................................................

అ.ల. 4
సా. 4.1
అ.ని. 24

- సాంకేతిక నైపుణ్యం గురించి చర్చించి దాని ప్రాముఖ్యతను వివరించండి.

## సాంకేతిక సాధనాలు

దైనందిన జీవనం సాగించునపుడు మనం అనేక సాధనాలను ఉపయోగించి పనులు చేస్తుంటాము. అందులో కొన్ని కృత్యాలు ఇవ్వబడినవి.

**3. కింది చిత్రాలను పరిశీలించి ఆ చిత్రాలలో ఉపయోగించిన సాధనాల జాబితా తయారు చేయుము ఆ విషయంపై చర్చించండి.**



కత్తెరతో కాగితం కత్తిరించడం



రంగవల్లి ముద్రల సహాయంతో రంగవల్లిని గీయడం



సూది దారంతో మాల తయారుచేయుట



కత్తితో కూరగాయలు తరుగుట



బ్రష్‌తో దీపానికి రంగువేయుట

# 21. సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు

మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో మార్పు జరుగుచున్నది.

## నా కృత్యం



**1. కింది చిత్రాలను పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానంలో జరిగిన మార్పుల గురించి చర్చించుము.**



రోలు-రోకలి




మిక్సర్



దూరధ్వని/ల్యాండ్‌లైన్



మొబైల్



సాధారణ టీ.వి.



ఎల్ఈడి



సాధారణ బోర్డు



ఇంటరాక్టివ్ బోర్డు



సాధారణ కంప్యూటర్



ల్యాప్‌టాప్



కట్టెల పొయ్యి



గ్యాస్ స్టౌ



సైకిల్ (పాతది)



గేర్ సైకిల్

**2. ఇవియే కాకుండ ఇతర పూర్వకాలంలో మరియు ప్రస్తుతం ఒకే పనికి ఉపయోగించుచున్న వస్తువుల జాబితా తయారు చేయుము.**

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

అ.ల. 4

సా. 4.1

అ.ని. 24

• సాంకేతిక పరిజ్ఞానంలో జరుగుచున్న మార్పుల గురించి విద్యార్థులతో చర్చించుము.

# 22. కంప్యూటర్ భాగాల పరిచయం

నేటి కాలంలో అనేక చోట్ల కంప్యూటర్ ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు: పాఠశాల, కార్యాలయం, బ్యాంక్, ఆసుపత్రి మొదలగునవి.

కంప్యూటర్ ఒక ఎలెక్ట్రానిక్ యంత్రం. ఇందులో సమాచారాన్ని నిలువ చేయవచ్చును. సమాచారంపై ప్రక్రియలు చేయవచ్చును. కావలసినపుడు నిలువ చేసిన సమాచారాన్ని పునరుపయోగం చేసుకొనవచ్చును. కంప్యూటరులో వివిధ భాగాలు ఉంటాయి. కంప్యూటర్ భాగాలు మరియు వాటి ఉపయోగాలు కింది చిత్రాలలో ఇవ్వబడినవి. వాటిని పరిశీలించుము.



**మానిటర్**

**ఉపయోగం: స్క్రీన్ పై సమాచారం కనిపిస్తుంది**



**కీబోర్డ్**

**ఉపయోగం: అంకెలు, అక్షరాలు మరియు సంఖ్యలు టైప్ చేయడానికి**



**మౌస్**

**ఉపయోగం: సమాచారాన్ని ఎన్నుకొనుటకు స్క్రీన్‌స్క్రోల్ చేయుటకు**



**సి.పి.యు**

**ఉపయోగం: సమాచారాన్ని నిలువచేయుటకు**



**ప్రింటర్**

**ఉపయోగం: సమాచారాన్ని ముద్రించుటకు**



**స్పీకర్స్**

**ఉపయోగం: శబ్దం వినడానికి**

## నా కృత్యం



**1. కంప్యూటర్‌లోని భాగాల పేర్లు ఈ పదపజిల్‌లో దాగి ఉన్నాయి. ఆ పేర్లను శోధించి వాటికి వలయం చుట్టు, మరియు రాయుము.**

| | | | | |
|---|---|---|---|---|
| సి | టో | కీ | మౌ | స్ |
| పి | ప్రిం | నీ | బో | ర్స్ |
| యు | ట | కం | క | ర్డ్ |
| ర్ | ర్ | స్పీ | క | కీ |

1) ............................

2) ............................

3) ............................

4) ............................

5) ............................

**2. కింది చిత్రంలోని కీ-బోర్డ్‌పై అంకెలు మరియు అక్షరాలు, కీ-బోర్డుపై ఉన్న క్రమంలో రాయుము.**



- కంప్యూటర్‌లోని వివిధ భాగాలను పరిచయం చేయించండి.
- కంప్యూటర్‌లోని వివిధ భాగాల ఉపయోగాలను వివరించండి.

అ.ల. 4
సా. 4.1
అ.ని. 24.3, 4

### ◈ కంప్యూటర్ ప్రారంభించుట మరియు కట్టివేయుట.

కంప్యూటర్‌ను ఉపయోగించుట వలన అనేక పనులు సులభంగా మరియు త్వరగా అవుతాయి. కావున కంప్యూటర్‌ను అనేక చోట్ల ఉపయోగిస్తారు. కంప్యూటర్‌ను ఉపయోగించుటకు దానిని ఎలా ప్రారంభించాలి (Start) కట్టి వేయాలో (Shut down) తెలుసు కోవడం అవసరం

**నా కృత్యం**

**1. కంప్యూటర్‌ను స్టార్ట్ మరియు షట్‌డౌన్ చేయుటను కృత్యమును పరిశీలించి ప్రయత్నించి చూడుము.**

- **కంప్యూటర్‌ను ప్రారంభించుట**

1. కంప్యూటలో ప్లగ్ ఉన్న విద్యుత్ బటన్ ఆన్ చేయండి.
2. సి.పి.యు. (C.P.U) లేదా మానిటర్ పైనున్న పవర్ బటన్ నొక్కండి.
3. మానిటర్ ప్రారంభమవుతుంది. కొద్దిసేపటి తర్వాత డెస్క్‌టాప్ కనిపిస్తుంది.



- **కంప్యూటర్‌ను కట్టివేయుట.**




1. కంప్యూటర్‌కు దిగువ భాగంలో ఉన్న స్టార్ట్ ఐకాన్‌పై మౌస్ సహాయంతో బాణం (కర్సర్) తో
2. దాని ముందు నీకు పావర్ ⏻ ఎంపిక కనిపిస్తుంది.
3. మౌస్‌కు ఎడమ ప్రక్కన బటన్ నొక్కిపట్టి పవర్ ఆప్షన్ క్లిక్ చేయుము.
4. దాని ముందు నీకు స్లీప్ (Sleep) షట్‌డౌన్ (Shutdown) మరియు రీస్టార్ట్ (Restart) ఇలా మూడు ఆప్షన్‌లు కనిపిస్తాయి.
5. మౌస్‌కు కుడి ప్రక్కన బటన్ నొక్కి పవర్‌లోని షట్‌డౌన్ (Shutdown) ఆప్షన్‌పై క్లిక్ చేయుము. కంప్యూటర్ పూర్తిగా కట్టివేయబడు వరకు ఆగుము.

- **గుర్తించుకోండి**

> అకస్మాత్తుగా కంప్యూటర్‌ను కట్టివేయవద్దు. ఎల్లప్పుడు షట్‌డౌన్ ఆప్షన్‌ను ఎన్నుకొని కంప్యూటర్‌ను కట్టివేయుము.

> ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రుల సహాయంతో/ పర్యవేక్షణలో కంప్యూటర్‌ను ఉపయోగించండి.

> ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రుల అనుమతి లేకుండా కంప్యూటర్‌లో ఏదేని సమాచారాన్ని డౌన్‌లోడ్ మరియు షేర్ చేయవద్దు.

• విద్యార్థులచేత కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్‌ను స్టార్ట్ మరియు షట్‌డౌన్ కృత్యాన్ని చేయించండి.

## నా పేజీ

నేను మా మామయ్యతో కలిసి గ్రామములో ఒక తిరునాళకు వెళ్ళాను. అక్కడ కొన్ని వ్యాపారాలను/వృత్తులను చూసే అవకాశం నాకు లభించింది. కింద ఉన్న చిత్రంలో ఆ వ్యాపారాలను/వృత్తులను కనుగొందాం.



# నా పరిసరాల్లోని వ్యాపారాలు

**నా పరిసరాల్లోని వ్యాపారాలను గుర్తిద్దాం.**











హలో పిల్లలూ!

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....

CHILD LINE 1098 NIGHT & DAY

CHILDLINE (చైల్డ్‌లైన్) 1098-అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

नए समाज की ओर
Towards a new dawn

ఉపాధ్యాయ సూచన : POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

कार्यशिक्षण इयत्ता तिसरी (तेलुगु माध्यम) ₹ 61.00

